క్లుప్తంగా

సరిహద్దు రాళ్లతో శాశ్వత భూ పరిష్కారం

ఇచ్ఛాపురం రూరల్: రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే చేపట్టిందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. కె.శాసనాంలో భూ సర్వే చేయబడిన భూముల సరిహద్దుల్లో రాళ్లను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో భూముల సమగ్ర రీ సర్వే పూర్తవుతోందన్నారు. రైతుల భూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేసి భూ హక్కు పత్రాలను అందజేయనున్నట్లు చెప్పారు. రైతుల సమక్షంలో సరిహద్దుల్లో సర్వే రాళ్లను ఏర్పాటు చేయడం ద్వారా శాశ్వత భూ పరిష్కారం లభించినట్లేనని అన్నారు. టి.బరంపురం పంచాయతీ సర్పంచ్ కారంగి త్రినాథ్ రెడ్డి, మండల సర్వేయర్ తవిటినాయుడు, వీఆర్ఏ మద్దిలి ముకుందరావు పాల్గొన్నారు.

ఆఫ్‌షోర్ పనుల పరిశీలన

పలాస: రేగులపాడు వద్ద నిర్మాణమవుతున్న ఆఫ్‌షోర్ రిజర్వాయరు పనులను నిర్వాసితులతో కలిసి సీపీఐ నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపడుతున్న సాయిక్రిష్ణ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధులతో మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, అప్పటి వరకు పనులను నిలుపుదల చేయాలని కోరారు. నేటికి ఇళ్ల స్థలాలు, యూత్, కుటుంబ ప్యాకేజీలు అందని వారున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు చాపర వెంకటరమణ, ఏఐవైఎఫ్ నాయకులు యుగంధర్, లండ వెంకటరావు, కొన్న శ్రీనివాసరావు, ఈశ్వరరావు, బద్రి వినోద్‌కుమార్, చాపర సోమేష్, నందిగం మోహన్ ఉన్నారు.

క్యాన్సర్ బాధితుడికి సాయం

కంచిలి: పెద్దశ్రీరాంపురం పంచాయతీ పరిధి చిన్నశ్రీరాంపురం గ్రామానికి చెందిన చిన్నారి లండ యోగేంద్ర క్యాన్సర్‌తో బాధపడుతోంది. చిన్నారి వైద్యఖర్చుల నిమిత్తం కంచిలికి చెందిన ట్రూహ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు రూ. 14 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. అలాగే కవిటి మండలం బొరివంక గ్రామానికి చెందిన నిరుపేద మహిళ నగరంపల్లి భాను ఇంటి నిర్మాణానికి అవసరమైన ఐదు వేల రూపాయల విలువైన రేకులను ఫౌండేషన్ వారు అందించారు. ఈ కార్యక్రమాల్లో సభ్యులు డాక్టర్ ఎన్.క్రిష్ణంరాజు, నరేష్, శివ, సంతోష్, అశోక్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల పరిశీలన

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో ఇళ్లను సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టు చెన్నూరు మల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇంజినీరింగ్ సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణాలు జూన్ మాసాంతానికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. 912 ఇళ్ల నిర్మాణాలు పూర్తయినట్టు పేర్కొన్నారు.

ఫ్యాప్టో ప్రతినిధుల నిరసన

టెక్కలి: ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్నంత మాత్రాన విద్యారంగం మెరుగుపడదని ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో ప్రతినిధులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై విద్యా శాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ చర్యలు తీసుకోవడం పట్ల శనివారం టెక్కలి ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఉపాధ్యాయుల పనితీరు తెలుసుకోవడం సరికాదన్నారు. సంఘ ప్రతినిధులు బి.నేతాజీరావు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ వ్యవస్థాపక దినోత్సవం

పలాస: బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద సీపీఐఎంఎల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. తొలుత కోసంగిపురం కూడలి వద్ద అరుణ పతాకాన్ని పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి తామాడ సన్యాసిరావు ఎగురవేశారు. అనంతరం బొడ్డపాడులో ఎంపీటీసీ మాజీ సభ్యుడు మద్దిల రామారావు అధ్యక్షతన జరిగిన సభలో అమరవీరులకు నివాళులర్పించారు. పోరాటాలను నాయకులు గుర్తు చేశారు.

వాడపాలెంలో ఉచిత వైద్య శిబిరం

సోంపేట: ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని బారువ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సలీం బాషా అన్నారు. జాతీయ సేవాపథకం యూనిట్ నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా వాడపాలెంలో జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. 250 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. సర్పంచ్ యర్ర రజనీ, పీవో సీతారాం పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు విచారణ

ఇచ్ఛాపురం రూరల్: మశాఖపురం దళితుల్ని కులం పేరుతో దూషించినందుకు స్థానిక సర్పంచ్ ఆశి తులసమ్మ, టీడీపీ నాయకుడు ఆశి మాధవరావురెడ్డితో పాటు మరో పది మందిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఇరవై రోజుల క్రితం కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి ఇరువర్గాలతో విచారణ చేశారు. శనివారం పలాస ఆర్డీఓ తమరాల సీతారామ్మూర్తి ఆధ్వర్యంలో బిర్లంగి సచివాలయం, మశాఖపురంలో మరోసారి విచారణ కొనసాగించారు. దళితుల ఇళ్ల ముందు అడ్డుగా నిర్మించిన దేవాలయం ప్రహరీని తొలగించాలని గ్రామపెద్దలకు సూచించారు. ఇరు వర్గాల అభిప్రాయాలపై నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్, రూరల్ ఎస్ఐ కె.రామకృష్ణ, ఆర్ఐ శ్రవణ్‌కుమార్, మండల సర్వేయర్ తవిటినాయుడు, కార్యదర్శి విజయకుమారి పాల్గొన్నారు.

సామరస్యానికి ప్రతీక రంజాన్


కోటబొమ్మాళి: ఇగ్బాల్ మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కోటబొమ్మాళి: రంజాన్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కోటబొమ్మాళి మండలం కొత్తపేటలోని ఇగ్బాల్ మసీదులో ముస్లిం నేత, మండల కోఆప్షన్ సభ్యుడ షేక్ రంజాన్ రాజూబాయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అనంతరం ఉపవాస దీక్షలు ముగించారు. పఠాన్ ఖాళాఖాన్, షేక్ అమానుల్లా, షేక్ బాబ్జీ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణ దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. పాలతలగాం పంచాయతీ శ్రీకృష్ణాపురంలో జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, ఎ.అప్పలనాయుడు, ఎస్.నరేష్ ఉన్నారు.

కంచిలి: మండలవ్యాప్తంగా ఉన్న ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రం కంచిలి జాతీయ రహదారి పక్కన ఉన్న మసీదు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మసీదు ప్రెసిడెంట్ తాజుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మసీద్ ఇమామ్‌లు థసీర్, హఫీజ్ వజీద్ అలీ, సలాద్దీన్, ఎండీ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: రంజాన్ పండుగను పట్టణంలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రెండు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు.

కాశీబుగ్గ: తర్లాకోట మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మతపెద్ద సయ్యాద్ సాజహాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనల్లో అధిక మంది పాల్గొన్నారు. రంజాన్ మాసం పూర్తికావడంతో సాయంత్రం ఉపవాసాలు చెల్లించి దీక్షలు విరమించారు.


సంతబొమ్మాళి: రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు


కంచిలి: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ఇచ్ఛాపురం: ప్రార్థన చేస్తున్న ముస్లింలు


కాశీబుగ్గ: రంజాన్ సందేశాన్నిస్తున్న మతపెద్ద

ప్రకృతి వ్యవసాయంతో రైతుకు మేలు


కంచిలి: గోకర్ణపురంలో మిర్చి పంటను పరిశీలిస్తున్న సిబ్బంది


వజ్రపుకొత్తూరు: ఘన జీవామృతం తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కంచిలి: రైతులకు తక్కువ పెట్టుబడి, అధిక దిగుబడులు సాధించి పెడుతున్న ప్రకృతి వ్యవసాయ విధానంతో మేలు జరుగుతుందని గోకర్ణపురం సర్పంచ్ యారడి ఆనందరావు పేర్కొన్నారు. గోకర్ణపురం గ్రామంలో ఐసీఆర్‌పీ సీర కామరాజు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన మిర్చి పంటకు పోషక లోపాలు, చీడపీడల గురించి స్థానిక వనరులతో జిల్లేడు కషాయం 200 లీటర్లు ద్రావణాన్ని శనివారం తయారు చేయించారు. అలాగే పీఎండీఎస్ ద్వారా విత్తనాలను సర్పంచ్ యారడి ఆనందరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో డివిజన్ యాంకర్ యశోద, మండల యాంకర్ శివానందం, ఎంసీఆర్‌పీ లోహిదాస్, రైతులు పాల్గొన్నారు.

లింగాడుపాడులో..

వజ్రపుకొత్తూరు: ప్రకృతి వ్యవసాయంలో ఘన జీవామృతంతో అధిక దిగుబడులు సాధించ వచ్చునని ప్రకృతి వ్యవసాయ శాఖ పీఆర్‌పీ పెంటయ్య అన్నారు. పాతటెక్కలి పంచాయతీ లింగాలపాడు గ్రామానికి చెందిన గున్న స్వాతి పొలంలో వెయ్యి కిలోల ఘనజీవామృతం తయారు చేసి వాడే విధానంపై అవగాహన కల్పించారు. ఖరీఫ్‌లో నారు, దమ్ము మడుల్లో ఘన జీవామృతం వినియోగిస్తే నారు ఆరోగ్యంగా పెరిగి పంటలకు చీడ, పీడలు ఆశించకుండా ఉండడంతోపాటు అధికంగా దిగుబడి వస్తోందని అవగాహన కల్పించారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఐసీఆర్‌పీలు జి.వెంకటరమణ, సంధ్యారాణి, సరస్వతి పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో మెరుగైన విజ్ఞానం


కంచిలివిద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శివరాంప్రసాద్


సోంపేట: బహుమతులు పొందిన విద్యార్థులతో ఎంపీపీ దాస్, యూటీఎఫ్ ప్రతినిధులు

కంచిలి: విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా మెరుగైన విజ్ఞానాన్ని పొందగలరని మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. కంచిలి ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ మోడల్ పరీక్షను శనివారం మండలస్థాయిలో నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు దాసరి ఓంకార్ శ్రీనివాస్, కె.ప్రశాంత్, జాక ధీరజ్‌కు ఎంఈవో సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎస్.సీతారామినాయుడు ప్రధానోపాధ్యాయుడు పురందర బిసాయి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు వంకల దుర్యోధన, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శులు నల్లాన రవి, సుదర్శన్‌బెహరా పాల్గొన్నారు.

సోంపేట: విద్యార్థులు మోడల్ పరీక్షల్లో పాల్గొంటే వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తోందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట పట్టణంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ నవోదయ పరీక్షను పరిశీలించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ప్రాథమిక స్థాయి నుంచి పోటీతత్వం అలవర్చుకోవడానికి మోడల్ టెస్టులు దోహదపడతాయని పలాస మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోడల్ నవోదయ టెస్టును నిర్వహించారు. సుమారు మూడు వందల మంది పిల్లలు పరీక్ష రాసేందుకు వచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కూన మోహన్‌బాబు, పాఠశాల హెచ్ఎం చిన్నంనాయుడు, యూటీఎఫ్ జిల్లా నాయకుడు కంచరాన రమేష్, ఎకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్.వి.చలం, పలాస మండల అధ్యక్షుడు కార్యదర్శి తలగాపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

కవిటి: ఆర్.బెలగాం ఉన్నత పాఠశాల ఆవరణలో మోడల్ పరీక్ష జరిగింది. 145 మంది పిల్లలు హాజరయ్యారు. విజేతలకు కవిటి, మందస మండలాల ఎంఈవోలు ధనంజయమజ్జి, మత్రిపాటి లక్ష్మణరావు బహుమతులు అందించారు. యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో మోడల్ నవోదయ పరీక్షను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ పరీక్ష పేపర్లు ఆవిష్కరించారు. 152 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రతినిధులు ఉలాల శేషుయాదవ్, ఎం.రాంబాబు, బి.వెంకటరమణ పాల్గొన్నారు.


కాశీబుగ్గ: పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు


కవిటి: బహుమతులు అందజేస్తున్న ఎంఈవోలు


ఇచ్ఛాపురం: ప్రశ్న పత్రాలు విడుదల చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు

దాడి చేసిన వారిపై చర్యకు డిమాండ్

టెక్కలి: డీహెచ్‌పీఎస్ నాయకుడు గోపిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకుడు ఎ.షణ్ముఖరావు శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కొంతమంది వ్యక్తులు గోపిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.

చివరి మజిలీకి అవస్థలు


పిచ్చిమొక్కల్లో నుంచి మృతదేహాన్ని తీసుకొని వెళ్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని శ్మశాన వాటిక పిచ్చిమొక్కలతో నిండిపోయింది. దీంతో ఎవరైనా కాలం చేస్తే మృతదేహాన్ని తరలించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. శనివారం ఓ వ్యక్తి మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించేందుకు బంధువులు తీసుకొని వచ్చారు. అయితే పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో శ్మశాన వాటిలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అధికారులు స్పందించి పిచ్చిమొక్కలను తొలగించాలని కోరారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు


పాఠశాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి అప్పలరాజు

మందస: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కొత్తపల్లి సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి అభివృద్ధి పథకాలను అందజేస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు ఆర్థిక సంక్షోభమంటూ ఆరోపణలు చేస్తున్నాయని.. అయితే రాష్ట్ర అభివృద్ధికి నిధుల కొరత లేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ప్రజాదారణ ఉందని, దీన్ని టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లిన మంత్రి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని తెలియజేశారు. పంచాయతీ పరిధిలో బస్ షెల్టర్, నాడు–నేడు పనులు, మంచినీటి పథకాలు, కాలువలు, సిమెంట్ రహదారులు, కల్వర్టులను ప్రారంభించారు. మహేంద్రతనయ నదితో గ్రామానికి ముప్పు ఉండడంతో రూ.80 లక్షలతో రక్షణగా గ్రోయిన్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కర్రి తిరుమల, వెంకటరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, కొత్తపల్లి సర్పంచ్ శనాపతి దివ్య, ఉపసర్పంచ్ దివాకర్ పాణిగ్రాహి, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, డీటీ కె.విజయలక్ష్మి, వ్యవసాయాధికారి జి.నాగరాజు, ఐటీడీఏ డీఈఈ బి.శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు, ఇరిగేషన్ ఏఈ ఎస్వీ శ్రీనివాసరావు, ఏపీఎం గొడబ ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- కిష్టుపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


సాయమ్మకు వీల్‌చైర్ అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధిని చేరువ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. కిష్టుపురం సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేకూరిన లబ్ధిని తెలియజేశారు. పక్షవాతంతో బాధపడుతున్న బాడాన సాయమ్మకు వీల్‌చైర్ అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల కోఆప్షన్ సభ్యుడు రాజూబాయ్, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు బొడ్డు వెంకటరమణ, నూక సత్యరాజ్, సుంకరి జనార్దన, గొద్దు చిరంజీవి, రెడ్డి లక్ష్మణ, గొండు చాందిని, దుంపల మురళి, సింగూరి నారాయణరావు, కురమాన సురేష్, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు చెంచునాయుడు, చుక్క లోకనాథం పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంపూర్ణ అభివృద్ధి


మహిళలతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. డోలగోవిందపురం సచివాలయం పరిధి జె.భైరిపురం పంచాయతీ ఘాటీముకుందాపురం గ్రామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలుంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రయత్నించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లద్దు కేశవపాత్రో, స్థానిక సర్పంచ్ ఇందుగు అరుణకుమారి, వైఎస్సార్‌సీపీ నేతలు ఇందుగు సీతారాం, నౌపడ మురళి పాల్గొన్నారు.

జీడికి మద్దతు ధర కల్పించాలి


మాట్లాడుతున్న జీడి రైతు సంఘ నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన ప్రాంత ప్రజల జీవనాధారమైన జీడిపిక్కలకు సంబంధించి 80 కిలోల బస్తాకు రూ. 16 వేలు మద్దతు ధర కల్పించాలని జీడి రైతు సంఘ నాయకులు ఎన్.గణపతి టి.భాస్కరరావు, చంద్రయ్య కోరారు. బాతుపురంలో శనివారం పర్యటించి పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ రైతులకు కరపత్రాలు అందజేశారు. జీడిపంటను ఆర్బీకేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. జీడి రైతుల సమస్యలపై అక్కుపల్లి రోడ్డులోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సదస్సు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు

ఇచ్ఛాపురం: స్వేచ్ఛావతి అమ్మవారు సంబరాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా మున్సిపాలిటీలో ఐదుచోట్ల మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఎన్.రమేష్ శనివారం తెలిపారు. వీటిని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. పరిశీలనలో మున్సిపాలిటీ ఇన్‌చార్జి ఇ.కామేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర ఉన్నారు.

ఇంటింటా ఆనందం


కోటబొమ్మాళి: కస్తూరిపాడులో జరిగిన కార్యక్రమంలో నాయకులు


కోటబొమ్మాళి: లఖందిడ్డిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


ఇచ్ఛాపురం రూరల్: కేదారిపురంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

జగనన్నే మన భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉప్పెనలా సాగుతోంది. కార్యక్రమం నిర్వహణకు వెళ్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు సంక్షేమ పథకాల లబ్ధిదారుల నుంచి ఇంటింటా అపూర్వ స్వాగతం లభిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందినవారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పలు గ్రామాల్లో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.


ఇచ్ఛాపురం రూరల్: దొంకూరులో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు


కవిటి: కొండిపుట్టుగలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు


వజ్రపుకొత్తూరు: ఉద్దానం రామక్రిష్ణాపురంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ చింత హేమారావు, వలంటీర్లు


టెక్కలి: పెద్దసాన గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్, నాయకులు